
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 09 సెప్టెంబర్ 2025





# రహదారులు ప్రమాదాలకు నెలవు

## అక్రమ డబ్బాలకు రాజకీయ అండదండలు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

జిల్లా కేంద్రంగా వెలుగొందుతున్న సంగారెడ్డి పట్టణంలో ప్రజల భద్రతా పరిస్థితి గంభీరంగా పెరిగిపోతుంది. ప్రధాన రహదారుల నిర్వహణ రెండు విభిన్న ప్రభుత్వ శాఖల పరిధిలో ఉండటంతో, వాటిపై సమన్వయ లోపం తీవ్ర




మిగతా 2 లో..

## మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

# పనితీరు బేస్

## ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలి మంత్రి

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**

మండలం ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్



మిగతా 2 లో..

# అంతా నా ఇష్టం

## క్లాస్ రూముల్లో ఫోన్లో సంభాషణ
## ఓ ఉపాధ్యాయుడు పనితీరు

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్**



2 లో..

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# ప్రతి తండాకు రోడ్డు కల్పన లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో రహదారుల సౌకర్యం లేని గిరిజన తండాలలో రహదారులకు ( కనెక్టివిటీ) అనుసంధానమైయేలా ఎస్టీ ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టబోయే రహదారి నిర్మాణాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని మినీసమావేశ మందిరంలో

మిగతా 2 లో..

## నిబంధనలు తుంగలో....

# అంతస్తు పై అంతస్తు

**కట్టడాలకు అనుమతి ఎవరిది?**
**ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం వల్ల.... బఫర్ జోన్లు అక్రమణల బాట..**
**సృజన లక్ష్మీ నగర్ వాగుపై అన్ని అక్రమ నిర్మాణాలే....**

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్, ఇసుక బావి వాగుపై అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతూనే ఉంది. అడ్డుకోవలసిన అధికాలు , నేను ఉన్నాను-లే తొందర తొందరగా, నిర్మాణం చేపట్టు,అంటూ బిల్డర్లకు భరోసా ఇస్తున్న అధికారులు, వాగు బఫర్ జోన్ పై , 150 గజాల,విస్తీర్ణం గల భూమిపై కన్నేసిన రాబందులు, సుమారుగా కోటి రూపాయల పైచిలుకు ఉండే భూములపై వాలిపోతున్నారు.

మొదట్లో వాగుని మట్టితో పూడ్చి, వారం రోజుల వ్యవధిలో చక చక పిల్లర్లు పోసి నాణ్యత లేకుండా బేస్మెట్ నిర్మాణాలు జరిపి ప్లాన్ ప్రకారం, పక్షం రోజుల్లో నిర్మాణాలు కంప్లీట్ చేస్తున్నారు. నిర్మాణానికి ఎలాంటి క్యూరింగ్ లేకుండా, అడ్డ-గోలుగా నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు కట్టబెడుతున్నారు.



మిగతా 2 లో..

# సరిపడా యూరియా సరఫరా చేయాలి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

సరిపడా యూరియా ను సరఫరా చేయాలని కోరుతూ సిద్దిపేట-మెదక్ రహదారి పై రైతులు నిరసన తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే.... మండల పరిధిలోని ఇరుకొడు గ్రామంలో యూరియా కు సంబంధించిన లారీ లోడు



# మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరు బేస్

(మొదటి పేజీ తరువాయి..)

రాజనర్సింహ్ సోమవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో పర్యటనలో భాగంగా ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



డాక్టర్ శ్రీరామ్ వివిధ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని , నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలని సీ జనల్ వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించాలని. వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి తండాకు రోడ్డు కల్పన లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

గిరిజనశాఖ ,పంచాయతీ రాజ్ ,ఆర్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కల్లెక్టర్ ,పి ప్రావీణ్య ,అదనపు కల్లెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ు రోడ్డు కనెక్టివిటీ లేని గిరిజన తండాలను గుర్తించి, వాహనాలు కూడా నడవలేని రోడ్లకు ,ముఖ్యంగా పీడబ్ల్యుడి రోడ్ల నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం ఎస్టీ ఎస్ డి ఎఫ్ నిధులను వినియో గించాలి. సంబంధిత, గిరిజనశాఖ ,పంచాయతీ రాజ్ ,ఆర్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలి. టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి, పనులు ప్రారంభించాలి అని ఆదేశించారు. ప్రతి తండాకు అవసరమైన రహదారి పొడవు, అంచనా వ్యయం,సాంకేతిక సమస్యలపై వివరమైన నివేదికలను రెండు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించారు. తక్షణం అమలు చర్యలు ప్రారంభించాలని సూచించారు. వర్షాకాలంలో రహదారులు సరిగా లేకపోవడం వలన గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య సేవలు, విద్య, అత్యవసర సేవలు సమయానికి అందకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఎస్టీ %-% ఎస్ డి ఎఫ్ నిధులు వినియోగించి తక్షణమే రహదారుల ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి జి ఈ డెబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను కూడా సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, కళాశాలలు ,పాఠశాలల్లో టాయిలెట్స్, నిర్మాణం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన శాఖ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా సరఫరా చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రావడంతో పంపిణీ కేంద్రం వద్ద రైతులు పెద్ద ఎత్తున గుమిగూడారు. వచ్చిన యూరియా బస్తాల కన్నా ఎక్కువ మొత్తంలో రైతులు రావడంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శ్రీను, ఎస్సై రాజేష్ లు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రైతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూఒక్కో పాస్ బుక్ కు రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని, అన్ని పనులు మానుకుని గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి ఉంటే కొద్దీ మందికి మాత్రమే బస్తాలను ఇచ్చి, స్టాక్ ఐపోయాయని అంటున్నారని వాపోయారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి.. రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నిబంధనలు తుంగలో.... అంతస్తు పై అంతస్తు

(మొదటి పేజీ తరువాయి..)

పార్యవరణ నిపుణులు హెచ్చరిక బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు ఆపాలి అంటూ డిమాండ్ చేస్తున్నారు.వాగులపై అక్రమ నిర్మాణాలు పెరగడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి ఇల్లు ముంపుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది.భవిష్యత్తులో వరదలు ముంపు సమస్యలు నివారించాలంటే అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందే అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులు పట్టించుకోని వాగు పై అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలంటూ, గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**

పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల మరియు కళాశాలకు మౌలిక



వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు.టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు పర్యటనసోమవారం టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దానోర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను, టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లుపల్లి తాండ మొరవని కుంట తండా యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు , రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతోబీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారులు ప్రమాదాలకు నెలవు

(మొదటి పేజీ తరువాయి..)

సమస్యగా మారింది. మునిసిపల్, ట్రాఫిక్ పోలీస్, ఆక్రమణదారులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కలిసిపోయి రహదారులు ప్రజలకు ప్రమాదాలను కలిగించే వేదికగా మారుతున్నాయి.ప్రధాన రహదారుల వెంట ఫుట్పాత్లపై వ్యాపార కార్యకలాపాలు విస్తరించి, ఆక్రమణలు పెరిగిపోవడం మూలంగా నడిచే ప్రజలకు, ప్రయాణికులకు గట్టిగా ఇబ్బందులు కలుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపాలిటీ అధికారుల మధ్య సమన్వయి సమస్యల కారణంగా చౌరస్తాల వద్ద వీధి వ్యాపారాలను నియంత్రించడంలో తీవ్ర అవరోధాలు ఏర్పడినట్లు తెలుస్తోంది.అయితే, ఈ పరిస్థితిని మరింత పెంచుతున్న అంశం రాజకీయ వ్యూహాలు కూడా. కొన్ని రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా అధికార సంస్థలు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయి.ఫలితంగా, సంగారెడ్డి పట్టణ రహదారులు ప్రమాదాలకు, అనాక్రమణలకు మూలస్థానం అయ్యాయి.ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని మునిసిపాలిటీ మరియు ట్రాఫిక్ పోలీసులు ఒక మేధావి సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరాన్ని సూచిస్తున్నారు.

# అంతా నా ఇష్టం

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులకు పాఠం చెప్పాల్సిన గురువు
క్లాస్ రూముల్లో ఫోన్లో మాట్లాడుతూ దర్జాగా పిల్లల ముందు ఫోన్లో సంభాషణ చేస్తున్న కాలు మీద కాలు వేసుకుని మరి ,ఓ ఉపాధ్యాయుడు టేక్మాల్ మండల పరిధిలోని ఎలుపేట్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు నిర్వహణ చూడండి ఎలా ఉందో కనీసం పిల్లల ముందు ఏలా కూర్చోవాలి ఏలా సంభాషించకూడదు అని కూడా తెలియని ఈ ఉపాధ్యాయుడి పనితీరు బహు శభాష్ కనిపించేలా కనిపిస్తలేదు
ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఒక క్రమశిక్షణతో ఉండి పిల్లలను ఎలా చదువుకోవాలి మంచి పద్ధతుల్లో ఉండాలి అని చెప్పాల్సిన ఉపాధ్యాయుడు. తానే స్వయంగా క్లాస్ రూముల్లో. ఫోన్ మాట్లాడుతూ ఉన్నాడు తెలంగాణ ప్రభుత్వం చెబుతూనే వస్తుంది కానీ ఇలాంటి ఉపాధ్యాయులు ఉన్నంతకాలం ప్రభుత్వ పాఠశాలలో పనితీరు మారేనా. ఉన్నత అధికారులు మండల స్థాయి ఉన్నతాధికారులు ఇలాంటి ఉపాధ్యాయుడికి ఎలాంటి బహుమతి ఇస్తారో చూద్దాం మరి

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**

మండలంలో దన్నురా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నీపరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయి అని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా ఈ వారం

378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు , ఇల్లు బేస్మెట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.



## మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమితులైన జింకల రమేష్

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమితులైన మునిగేపల్లి గ్రామానికి చెందిన జింకల రమేష్ కి అభినందనలు ఇట్టి అవకాశాన్ని కల్పించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ కి, మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జింకల రమేష్

## పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం తోర్నాల్ గ్రామంలో సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా సుమారు 400 ఎకరాల పంటలు నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని సోమవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అనంతరం గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డి అని రైతు పంట పొలానికి వెళ్లి నష్టపోయిన పంట పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మాజీ సర్పంచ్ శివలింగప్ప, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, దత్త రెడ్డి పటేల్, కాశీనాథ్, గుండ్రెడ్డి, మథిన్, బాబు, రాహుల్, శ్రీపాల్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా నిర్వహించిన మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్షుద్ జన్మదిన వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మక్సుద్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా మిత్ర బృందం నిర్వహించారు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వారి మిత్ర బృందం కేక్ కట్ చేసి శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..నా జన్మదినాన్ని పురస్కరించుకొని నన్ను ఆదరించిన నా మిత్రులకు ధన్యవాదాలు అంటు అభినందించారు ఈయొక్క కార్యక్రమంలో.హన్మంతు,శ్రీను,రాజ్, కుమార్ ప్రసాద్,కృష్ణ,రాజ్ కుమార్ , కృష్ణ, ఇమ్మానియేల్, శిరమణి, తయ్యబ్, రాజు, తదితరులు పాల్గొని దీవించారు



# గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం


## పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందించారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ నెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభ, ఓట్ చోరీ, గద్దీ చోడ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేసేలా ప్లాన్ చేశారు.టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నికై సంవత్సరం పూర్తైన సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జులు, అనుబంధ సంఘాల ఛైర్మన్‌లు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, జై బాపు %-% జై భీమ్ %-% జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల త్యాగమే విద్యార్థుల విజయం...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు,నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... గురువుల కృషికి కృతజ్ఞతలు, భవిష్యత్తు తీర్చిదిద్ది మహనీయులు విద్య వెలుగులు పంచిన గురువులకు వందనాలు, గురువు లేకుండా గమ్యం లేదు, పటాన్ చేరు నియోజకవర్గం లోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చి దిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆయన తెలిపారు. 25 సంవత్సరాలుగా ప్రతిఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, డి.ఎస్.పి ప్రభాకర్, కార్పొరేటర్ పుష్ప, ప్రభాకర్ ,దేవానంద్ ముదిరాజ్, కుమార్ గౌడ్, విజయ్ కుమార్, ఎం ఈ ఓ లు , రాథోడ్ ,నాగేశ్వరావు నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం తోర్నాల్ గ్రామానికి చెందిన కొరారి తుకారం మరియు కొరారి అంబోజి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన తాజాబీ భర్త నబిసబ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని అదే గ్రామానికి చెందిన చాకలి విట్టల్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి ,గుండప్ప సమీ ,మహమ్మద్, సంగన్న, సంజీవ్, మాజీ సర్పంచ్ శివలింగప్ప, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, దత్త రెడ్డి పటేల్, కాశీనాథ్, గుండే రెడ్డి మథిన్, బాబు, రాహుల్ శ్రీపాల్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 13వ తేదీన జాతీయ లోకదలాత్..

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**



.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ నెల 13 వ తేదీన (శనివారం) జాతీయ లోకదలాత్ లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం- సమన్యాయం పొందగలరు.సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో అనగా సంగారెడ్డి ,జహీరాబాద్, జోగిపేట్ మరియు నారాయణఖేడ్లలో ఈ జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ ప్రజలు ,కక్షిదారులు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ .జి .భవాని చంద్ర కోరనైనది.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందజేతా



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న 140 మంది విద్యార్థులకు రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి వారి సొంత డబ్బులతో పాఠశాల విద్యార్థులకు యూనిఫారం ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి తల్లి,తండ్రుల పేరు ప్రతిష్టలను కాపాడాలని విద్యార్థులకు సూచించారు.పంపిణీ తరువాత పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో వారికి సన్మానం చేసి అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, శ్రీ వీరభద్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు ఏ ప్రభాకర్, నాయకులు బస్వరాజ్ పటేల్, మహంకాళి, శివకుమార్, శ్రీనివాస్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మరియు సిబ్బంది విద్యార్థులు మరియు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ అధ్యక్షులు సమావేశం నిర్వహించిన ఎంపీడీవో సంగ్రామ్

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు సమావేశం 2025 సంవత్సరం స్థానిక ఎన్నికల జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వయించుట మండల స్థాయి అన్ని పార్టీల నేతలను %ం%, సోమవారం 8.09.2025 నాడు ఉదయం. 11.30 గంటలకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంగ్రామ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ నిజాంపాడు మాజీ ఎంపిటిసి సాయిరెడ్డి రాధా కిషన్ మాజీ సర్పంచ్ ఆగిపోతిరెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఎన్నికల వెంకటేశం విస్కీ జాలశంకర్ మండల ఎస్టీ సెల్ నాయకులు శ్రీను నాయక్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రధానోత్సవ కార్యక్రమం



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూ**

జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్ ఝరసంఘం, మరియు న్యాల్కల్ మండలాల ఉత్తమ ఉపాధ్యాయుల ప్రధానోత్సవం మూడు మండలాల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.పాల్గొన్న నాయకులు. అతిథులు గా జహీరాబాద్ జోన్ శివలింగం, ఎంపీడీఓ, లు మాణయ్య, జాఫర్ అలీ శ్రీనివాస్, మారుతి ఈయొక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి అమృత్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ శివశకర్, వివిధ మండలాల అధ్యక్షులు విశ్వనాథ్, షకీల్ హైమద్, సురేష్, శంకర్,లఅధ్యక్షులు దేవి సింగ్, ప్రధాన కార్యదర్శులు దయాకర్, కాశీనాథ్, పాండు, సుకుమార్ జిల్లా నాయకులు ఎండి యూసుఫ్, నారాయణ , శివకుమార్ ,సాలార్ సాబ్, యాదప్ప, యాదుల్ల సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు జహీరాబాద్ లో శ్రీనివాస్ చెరక్ పల్లి, మీరా రాథోడ్ విజయ్ కుమార్ తుంకుంట, సుల్తానా బేగం పస్తాపూర్ న్యాల్కల్ లో కిష్టయ్య, అనిత, యాదప్ప, నవిత, ప్రవీణ, శ్వేత, అరుణ, పుణ్య , మహేష్, మహబూబ్ , యువాన్ ఝరసంఘం లో అమృత్, పాండు, నారాయణ, నాగేష్, కృష్ణ, మాధవి,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ నియోజకవర్గం లోని మూడు మండలాల ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా శాఖ మరియు జహీరాబాద్ జోన్ శాఖ తరపు శుభాకాంక్షలు తెలిపారు

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ తుది ఓటరు జాబితా 10న విడుదల




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న విడుదల చేయనున్నట్లు జడ్పీ సీఈఓ జానకి రెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి.ఆర్.ఓ పద్మజ రాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన జడ్పీ సీఈఓ జానకి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10 వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో కూడా పార్టీ ప్రతినిధులను సూచించినట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. దేవిడ్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 61 ఫిర్యాదులు

### సమస్యల పరిష్కారంపై కలెక్టర్ దృష్టి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు . కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కి పింఛన్లు, సంక్షేమ పథకాలు, భూ వివాదాలు, ఆరోగ్యం, %ా



# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని అనురాధ హాస్పిటల్ పక్కన శ్రీ సంగమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ నూతన (శ్రీ వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్) మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఆశీస్సులతో సోమవారం పున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట యువ నాయకులు పట్లోళ్ల లోకేష్ రెడ్డి వరుణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ మేనేజ్మెంట్, మరియు తదితర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ముక్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సింగూర్ ప్రాజెక్టు మరియు వరద బాధితులైన ఏటిగడ్డ సంఘం గ్రామ రైతులను ఆదుకోవాలి..

## యువ నాయకులు శంభు ప్రసాద్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామ రైతుల యొక్క భూమి సింగూర్ మరియు వరదల వలన ఆ వరదలో గ్రామ పరిధిలో ఉన్న చేతికొచ్చిన పంట అంతా కూడా మునిగి నష్టపోవడం జరిగింది... ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతుండడం వల్ల.. గ్రామ రైతులు నష్టపోతున్నారు... అప్పులు చేసి పంటను సాగు చేసి చేతికొచ్చే సమయంలో ఇలా కావడం వల్ల రైతులు అప్పుల పాలై బాధపడుతున్నారు..ఈ విషయమై ఈరోజు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మేడం గారికి ఏటిగడ్డ సంగం రైతుల తరఫున గ్రామ యువ నాయకులు శంభు ప్రసాద్ విన్నవించడం జరిగింది.... వెంటనే నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారం మరియు శాశ్వత పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.. దీనిపై కలెక్టర్ వెంటనే నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



# ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలి

## సిపిఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్యం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఇండ్ల స్థలాల పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. ఏ మాణిక్యం మాట్లాడుతూ . ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన చేస్తామ తహసిల్దార్ గ్రామంలో వస్తారని చెప్పారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ... గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు సుమారు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడుసార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఏ విధంగా అయితే సర్టిఫికెట్లు అందజేసిందో అదే విధంగా ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోకపోతే పోరాటం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, గ్రామస్థాయి నాయకులు ఆంజనేయులు బ్రహ్మం నర్సింలు గ్రామస్తులు ఆంజనేయులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని బంద్రన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకన్ని అందిస్తున్నాం అని వారు అన్నారూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజరూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారుఈ కార్యక్రమంలో వారి వెంట హౌసింగ్ ఏఈ వంశీ, పండరి రెడ్డి, మాణిక్యం మాజీ ఎంపీటీసి, సంగయ్య, సర్ధార్ నాయక్, వగ్గు హన్మ%శీ%తు, అంజి రెడ్డ, మోహన్ రెడ్డీ, మల్లయ్య, శ్రీశైలం, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## యువకుడిని హత్య చేసిన

# గుర్తుతెలియుని దుండగులు

**కేబిఆర్ కాలనీలో ఘటన**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పి ప్రభాకర్**

**క్లూస్ టీం జాగిలాలతో అన్ని కోణాల్లో దర్యాప్తు**

**కేసు నమోదు చేసిన సిఐ ఎం.రవీందర్ రెడ్డి**





**జిన్నారం మేజర్ న్యూస్**

:గుర్తుతెలియని వ్యక్తులు ఓ యువకుడిని హత్య చేసి ఇంటిముందు పడేసి వెళ్లిన ఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేబిఆర్ కాలనీలో చోటుచేసుకుంది. సీఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలుకు చెందిన జయప్రకాష్ (22)బొల్లారం కేబీఆర్ కాలనీ సాయిబాబా టెంపుల్ సమీపంలో సంజీవరెడ్డి ఇంట్లో ఒకటో అంతస్థు లో అద్దె కుంటూ మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి 9: 20 నిమిషాలకు ఇంటి నుంచి బైక్ పై వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఉదయం ఇంటిముందు జయప్రకాష్ తీవ్ర గాయాలతో నిర్జీవంగా కనిపించడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఉలిక్కిపడ్డారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా ముక్కు, తల , కాళ్లపై తీవ్ర రక్తపు గాయాలు గుర్తించి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారనే కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తూ విచారణ చేపట్టారు. ఎస్ఐ కృష్ణారెడ్డి తో కలిసి క్లూస్ టీం సభ్యులు చిట్టి బాబు, నరేష్ జాగిలాలతో అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించారు. ఘటన స్థలాన్ని పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ పరిశీలించారు. హత్యకు కారకులైన వ్యక్తులను త్వరగా పట్టుకుంటామని పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా జరుగుతుందన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు సిఐ ఎం.రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను అఖిలపక్ష నాయకులు కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి, కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిలు పరామర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి శాపంగా మారిన డంపింగ్ యార్డ్

**ప్రజావాణిలో కలెక్టర్ కు కాలనీవాసుల ఫిర్యాదు**



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు గాంధీనగర్ కాలనీలో డంపింగ్ యార్డ్ తో ప్రజల జీవితాలు దుర్భారంగా మారుతున్నాయని కాలనీవాసులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రజా ఆరోగ్యానికి అవరోధంగా మారిన డంపు యార్డును తక్షణమే కాలనీ నుంచి మరోచోటికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. 2018 నుంచి డంపు యార్డుతో అనేక సమస్యలతో సతమతమవుతున్నామని వివరించారు. కాలనీలోనే డంపింగ్ యార్డ్ ఉండడంతో దుర్గంధ భరితమైన వాతావరణం నెలకొని దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయని తద్వారా పిల్లలు , వృద్ధులు , మహిళలు శ్వాస కోశ అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 లో పోగుచేసిన ఘన వ్యర్థాలను కాల్చడంతో వెలువడిన పొగ తో స్థానికంగా నివసించే ఓ వ్యక్తి ఊపిరాడక మృతి చెందాడని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం చిన్నదని దీంతో పక్కనే ఉన్న స్మశాన వాటిక లో గల వ్యర్థాలు గాలికి పోగవుతున్నాయని అన్నారు. దీంతో స్మశాన వాటిక కార్యక్రమాలకు వెళ్లే సమయంలో అనేక ఇబ్బందులకు లోనవుతున్నట్లు వాపోయారు. ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ అధికారులకు కాలనీలో డంపింగ్ యార్డ్ సమస్యపై పలుమార్లు వినతి పత్రాలు అందజేశామన్నారు. కానీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో మీ దృష్టికి సమస్యను తీసుకురావడం జరిగిందని కాలనీ ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ డంపింగ్ యార్డును మరోచోటికి తరలించాలని గాంధీనగర్ ప్రజలు కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రత్నం, మాజీ కౌన్సిలర్ పి.చంద్రయ్య, గాంధీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

### సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ కేంద్రం విద్యాశాఖ సంగారెడ్డి నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ లో విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో మరియు విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జఠిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం, సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమత్తం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు. మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మ బడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా ఆప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అధారిత అక్రమ రవాణా, చట్టాలు BNS, ITPA, POCSO, PCMA JJ Act, సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , బాలయ్య కంది మండల విద్యాశాఖా అధికారి జోగప్ప మరియు ప్రజ్వల,అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలి రాజ్,మరియు శ్రీలత, ఉమాదేవి సంగారెడ్డి జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.



## అక్రమంగా వైన్స్ దుకాణం నిర్వహణపై గౌడ కులస్తుల ఆవేదన

**కంది:మేజర్ న్యూస్.**

కంది గ్రామపంచాయతీ పరిధిలోని 617 సర్వే నంబర్ భూమి విషయంలో గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమి ప్రస్తుతానికి ప్రభుత్వ భూమిగా నమోదై ప్రోహిబిటెడ్‌గా మారినప్పటికీ, అక్కడ గౌడ సంఘానికి చెందిన అక్రమ వైన్స్ దుకాణం నిర్వహిస్తున్నారని గౌడ కులస్తులు ఆరోపించారు.గ్రామస్థులు తెలిపారు, ఇప్పటికే ఈ విషయం సంబంధిత అధికారులకు కంప్లైంట్‌గా అందజేశప్పటికీ, రెవెన్యూ అధికారి ఆ ప్రాంతాన్ని చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోహిబిటెడ్‌గా ఉన్న భూమిలో వైన్స్ దుకాణం ఎలా నిర్వహించబడుతోందో అనేది అర్థం కాకపోతున్నట్లు పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ అధికారులకు కూడా ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా తిరిగివస్తున్నారు. ఇది ప్రభుత్వ భూమిగా ఉండడంతో, తక్షణమే వైన్స్ దుకాణాన్ని తొలగించి భూమిని సరైన పద్ధతిలో సరిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.వారు మరో ముఖ్య అభ్యర్థనగా, 617 సర్వే నంబర్ ఉన్న భూమిని గౌడ సంఘానికి చెందినదిగా గుర్తించి పట్టా మార్పు చేసి RECORDS నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్థులు, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే, తగిన ప్రతిఘటన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# రైతులకు న్యాయం చేయాలి

## 15 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న తొగర్‌పల్లి రైతులు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం తొగర్‌పల్లి గ్రామా భూములు కోల్పోయిన రైతులు న్యాయం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 418 సర్వే నెంబర్‌లోని 44 ఎకరాల భూమిని పేదలకు ఇళ్ల స్థలాల కోసం సేకరించినప్పటికీ, ఆ భూములపై ఇప్పటివరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల ఆవేదన

ఆ భూములు సారవంతమైన రెండు పంటల భూములు కావడంతో, నాటి రోజుల్లో రైతులు వాటిపై ఆధారపడి పంటలు పండించేవారని వారు గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూములను సర్టిఫికెట్లను రద్దు చేసి ఎఫ్‌సీఐ గోదాములకు మార్చింది. అనంతరం, టిజీఐఐసీ ఆధ్వర్యంలో భూములను పరిశ్రమల పేరుతో ఒక ప్రైవేట్ సంస్థ కెంపా ఇండస్ట్రీస్ కు అమ్మివేసి, భూమి పూజ కూడా జరిపారని రైతులు ఆరోపించారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదు

భూములు కోల్పోయిన ప్రతి రైతుకు 121 గజాలు (ఒక గుంట) చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని అప్పట్లో ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ వాగ్దానం నెరవేరలేదని రైతులు పేర్కొన్నారు. ఈ సమస్యపై రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల రవి ముందుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ అశోకు కూడా వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎర్రోళ్ల రవి మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాల కోసం రైతుల నుంచి భూములు తీసుకున్న ప్రభుత్వం, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. కానీ అదే భూములను పరిశ్రమలకు అభివృద్ధి పేరుతో అమ్మేస్తోంది. ఇది పేద రైతులపై అన్యాయం. అధికారులు తక్షణమే స్పందించి, భూములు కోల్పోయిన రైతులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి" ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన రైతులు రత్నయ్య, బుచ్చయ్య, మల్లేశం, అంజయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష సమావేశం నిర్వహణ పై అధికారుల నిర్లక్ష్యం....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

రాష్ట్రంలోని అన్ని మండలాలలో మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేస్తూ దీని కనుగుణంగా షెడ్యూల్ ను సైతం ప్రకటించింది. దూళ్మిట్ట మండలంలో మండల అధికారులు ఎలాంటి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయకుండా ఎన్నికల సంఘం ఆదేశాలను ఇన్చార్జి ఎంపీడీవో వీర రాజు ధిక్కరించడం పట్ల మండల ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో వీర రాజు తాను అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశానని దీనికి ముగ్గురు మాత్రమే హాజరయ్యారని చెప్పారు. తాను ఎలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయకుండా ఏర్పాటు చేసినట్లు తప్పుదోవ పట్టించడంపై పలు పార్టీల నాయకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సింది పోయి సమావేశానికి ముగ్గురు తప్ప ఎవరు హాజరు కాలేదని సమావేశాన్ని రేపు ఏర్పాటు చేస్తామని అధికారులను తప్పుదోవ పట్టించిన ఇన్చార్జ్ ఎంపీడీవో వీర రాజు పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన...

## జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



అక్బర్ పేట భూ%శీ%పల్లి మండల పరిదిలోని పైలెట్ గ్రామము రామేశ్వరంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ను పర్యవేక్షించినజిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. దశల వారీగా బిల్లు లు చెల్లిస్తారని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గరీమా అగర్వాల్ గారితో అక్బర్ పేట భూంపల్లి మండలం లోని రామేశ్వరం పల్లి పైలట్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని నెలకొన్న సమస్యల పైన జాయింట్ కలెక్టర్తో వివరించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల సమస్యపై సిపిఐ పార్టీ వినతి పత్రం అందజేత

**కంది మేజర్ న్యూస్.**



కంది మండల కేంద్రం, సంగారెడ్డి జిల్లా: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కంది మండల ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి ఆకర్షించే విధంగా వినతి పత్రం తహసిల్దార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది మండలం సిపిఐ కార్యదర్శి ఎం.ఎ. ఖాజా మాట్లాడుతూ, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని, అదే విధంగా పాత కంది కల్వర్టు వద్ద గుంతలుగా ఏర్పడి వాహనాలు, పాదచారులు భయాందోళనలో నడుస్తున్నారని తెలిపారు. అలాగే, ప్రాథమిక పాఠశాల పక్కన చెత్త చెదరం వేయడం వలన చిన్నపిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, మురికి వాసన కారణంగా టీచర్లు కూడా పిల్లలకు పాఠాలు బోధించడంలో ఇబ్బంది పడుతున్నారని స్పష్టం చేశారు. ఈ సమస్యలపై అధికారులకు ఎన్నోసారి ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం కలుగుతుండలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో తహసిల్దార్ కు ప్రజావాణి ద్వారా వినతి పత్రం అందజేసినట్లు ఎం.ఎ. ఖాజా వెల్లడించారు. అధికారుల నుంచి సమర్థవంతమైన చర్యలు లేకపోతే, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

# సిసి కెమెరాల ఏర్పాటుపై నిర్లక్ష్యం ఎందుకు ?

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# క్రీడాల్లో జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

అట్టహాసంగా ప్రారంభం అయిన 69వ పాఠశాల విభాగ క్రీడా పోటీలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బ్రిలియంట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కె.బసవ భాను అండర్ -19 కోకో, చంద్రమౌళి అండర్ -14 కబడ్డీ ఆటలో మండల స్థాయిలో సత్తచాటి జిల్లాస్థాయిలో అర్హత సాదించారు,వీరిని బ్రిలియంట్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం అభినందించడం జరిగింది.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో

## ఓటీపీ విధానాన్ని తొలగించాలి తెల్లవారుజామున నుండి పడిగాపులు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో యూరియా కోసం మళ్ళీ రైతులు రోడ్లు ఎక్కే దుస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు అసహనం వ్యక్తం చేశారు. యూరియా పంపిణీలో ఓటీపీ విధానాన్ని తొలగించి, జిరాక్స్ పత్రాలను తీసుకుని టోకెన్లను జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద రైతులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేశారు. సుమారు ఇరువై నిమిషాల పాటు నిర్వహించిన రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ. మండల వ్యవసాయ అధికారి గీత తన ఇష్టానుసారంగా యూరియాను పంపిణీ చేస్తోందని విమర్శించారు. కొందరికి మాత్రమే టోకెన్లను ఇచ్చి, టోకెన్లు అయిపోయాయని మిగిలిన యూరియా బస్తాలను పక్కదారిన అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపించారు. యూరియా పంపిణీ వ్యవస్థలో ఓటీపీ విధానంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. వెంటనే ఓటిపి విధానం లేకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఏఓ గీత వచ్చి సమాధానం చెప్పేంత వరకు రాస్తారోకో విరమించబోమని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో తహశీల్దార్ జి.సరిత, ఏఓ గీత అక్కడికి చేరుకొని రైతుల డిమాండ్ మేరకు టోకెన్లు జారీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించి తిరిగి క్యూ లైన్ లో యూరియా కోసం నిలబడ్డారు.

# డంపింగ్ యార్డ్ ను మా గ్రామం నుండి తరలించాలి

## -బస్సపూర్ డంపింగ్ యార్డు ముందు గ్రామ ప్రజల ఆందోళన



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్గంధంతో తాము అనారోగ్యాల పాలవుతున్నామని అక్కడ ఉండే చెత్త వల్ల భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయని వెంటనే డంపింగ్ యార్డ్ ను తమ గ్రామం నుండి తరలించాలని బుస్సాపూర్ గ్రామ రైతులు కోరారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామ శివారులో సిద్దిపేట మున్సిపల్ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న డంపింగ్ యార్డ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుపుతూ, డంపింగ్ యార్డు ముందు చెత్త వాహనాలను లోపలికి రాకుండా అడ్డుగా కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వల్ల తమ గ్రామ చెరువులు కలుషితం అవుతున్నాయని, ఆ నీటిని తాగి చేపలు చనిపోయినట్లు తెలిపారు. పశువులు సైతం ఆ కలుషిత నీరు త్రాగి రోగాల భారిన పడుతున్నాయని వాపోయారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఆర్డీవో సదానందం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, రూరల్ ఎమ్మార్వో స్వామి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్సై రాజేష్ లు అక్కడికి చేరుకొని రెండు రోజుల్లోగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని నచ్చ చెప్పారు. దీంతో వారు నిరసనను విరమించారు.

# అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో ఈనెల 16న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఒంటె సత్యనారాయణ అధ్యక్షతనగా సిపిఎం పార్టీ దూల్మిట్ట మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కావాలని తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం ప్రభువును తరిమి కొట్టడానికి గ్రామ గ్రామాన బంధుకు చేతబట్టి పోరాడిన ఘన చరిత్ర బైరాన్ పల్లి దని అన్నారు. బైరాన్ పల్లి లో ఒకేరోజు 98 మంది అమరులు ఊచకోతకు గురయ్యారని అన్నారు. బైరాన్ పల్లి సాయిధ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఎర్రజెండా సిపిఎం పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అమరవీరుల వారోత్సవాల లో భాగంగా బైరాన్ పల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సంస్మరణ సభలో పార్టీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు కార్మికులు కర్షకులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, మండల కమిటీ సభ్యులు చొప్పరి ప్రసాద్, కాశీ రాములు, శ్రీరాముల కనకయ్య, మల్లం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు....




**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**
దూల్మిట్ట మండలంలో ని వివిధ రెవెన్యూ క్లస్టర్లకు కేటాయించిన గ్రామ పాలన అధికారులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ తెలిపారు. మండలంలో వాసాల కృష్ణ, బి వెంకటేష్, వి సాంబరాజు, ఇ వసంత, వెంకటేష్ లు గ్రామ పాలన అధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

## 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**మద్దూర్/మేజర్ న్యూస్....**
బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం దూల్మిట్ట మండల కేంద్రంలో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10వ తేదీన నిర్వహించే బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిల్లాలో ఇప్పటికే పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి అందాల్సిన ప్రభుత్వ బెనిఫిట్స్ పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతిరెడ్డి రాజు, దూల్మిట్ట మండల అధ్యక్షుడు గట్టయ్య, జాలపల్లి గ్రామ అధ్యక్షుడు గండిపల్లి స్వామి, వీరయ్య, సిద్ధులు, సత్తయ్య, రాజు, కనక స్వామి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాలల అక్రమ అరెస్టు అప్రజా స్వామీకం.....

**మద్దూర్/మేజర్,న్యూస్....**
ఎస్సీ వర్గీకరణలో జీవో నెంబర్ 99 ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజా స్వామీ కమని మాల మహానాడు మండల అధ్యక్షులు బొప్పె నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాలల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తు మాలలను అణిచివేసే విధంగా దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకే ఎస్సీ వర్గీకరణ చేశారని ఆయన మండిపడ్డారు. జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని అన్నారు. రోస్టర్ పాయింట్ 22 నుండి ఒకటి పాయింట్ కు తగ్గించి జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మాలల ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు మంగ రఘు, మాల మహానాడు నాయకులు కోడిపల్లి నరేష్, దామరకుంట శ్రీకాంత్, చిలివేరి రాజు, చెంచల అశోక్, బంటు కార్తీక్, తదితరులు ఉన్నారు.



# కాళేశ్వరం ఆధారంగానే మూసీ సుందరీకరణ

**తొగుట :**



పాము పగ తోక సుట్టం అన్నట్లు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే ప్రాజెక్టు ఆధారంగా మూసీ సుందరీకరణ పనులకు శ్రీ కారం చుట్టారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు..నాడు ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని, లక్ష కోట్ల అవినీతి అంటూ ఘోష్ కమీషన్ వేసి, సిబిఐ కి కూడా అప్పగించిన ఆయన నేడు కాళేశ్వరం ఆధారంగా మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టి తనంతట తానుగా కాళేశ్వరం ప్రాజెక్టు ఒప్పెనని ఒప్పుకున్నట్లయిందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందన్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధం లేకుండా మూసీ సుందరీకరణ చేపడుతారా అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ హయాంలో మూసీ సుందరీకరణకు కేవలం రూ. 16 వేల కోట్లు కేటాయిస్తే, రేవంత్ సర్కార్ లక్షా యాభైవేల కోట్లు కేటాయించడం దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వ హయాంలోనే 30 మురకి నీటి శుద్దీకరణ.ప్లాంట్ లను నిర్మించడం జరిగిందన్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం కెసిఆర్ హయాంలోనే రూ 4777 కోట్ల తో కేశవ పురం రిజర్వాయర్ కు, కొండపోచమ్మ సాగర్ నుండి ఘనపూర్ కు 10 టీఎంసీ ల నీటి శుద్దీకరణ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టగా రేవంత్ సర్కార్ రద్దు చేయడం జరిగిందన్నారు.. మల్లన్న సాగర్ లో శంకుస్థాపన చేయాల్సిన మూసీసుందరీకరణ ప్రాజెక్టు, హైదరాబాద్ కు గోదావరి జలాల ప్రాజెక్టు%శ్రీ% కార్యక్రమం కు గండిపేట లో శంకస్థాపన చేయడం సరికాదన్నారు. ముంపు గ్రామాల ప్రజల త్యాగాల పునాధుల మీద మల్లన్న సాగర్, కొండపోచమ్మ తదితర ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, వారికి గతంలో నేటి ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చాడని, వాటిని అమలు చేసిన తర్వాతే ఇక్కడి నుండి నీటిని తీసుకెళ్ళాలని ఆయన డిమాండ్ చేశారు.

# బస్తా యూరియా కోసం రాత్రంతా పడిగపులు

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.....**

**ఉద్రిక్తతల నడుమ టోకన్లు పంపిణీ....**

**నిరాశ చెందిన రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా......**



రైతులకు యూరియా కష్టాలు, పొలం పనులు మానేసి ఒక యూరియా బస్తా కోసం ఎదురుచూపులు యూరియా లారీ వచ్చిందని సమాచారం మేరకు కుకునూరుపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆదివారం రాత్రి 9:00 నుండి కుకునూరుపల్లి రైతు వేదిక వద్ద పడిగాపులు సోమవారం ఉదయం లారీలో వచ్చినవి 440 యూరియా బస్తాలు వివిధ గ్రామాల నుండి సుమారు 600 మంది రైతులు వచ్చారు.పరిస్థితి స్మృతిమించడంతో వ్యవసాయ అధికారి పోలీసులను సంప్రదింపులు చేశారు.ఉద్రిక్తతల నడుమ కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ రైతులకు యూరియా టోకన్లు పంపిణీ చేశారు. కొంతమందికి రైతులు యూరియా టోకన్లు రాకపోవడంతో నిరాశ చెందిన రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా చేపట్టారు.ఎస్ఐ శ్రీనివాస్ చొరవతో రెండు రోజుల్లో వస్తుందని నచ్చ చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

# వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన ఎం పి డి ఓ

**దుబ్బాక మేజర్ న్యూస్:**



జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ల నిర్వహణ పైన వివిధ పార్టీల నాయకులతో సోమవారం రోజున అక్బర్ పేట భూ%శీ%పల్లి మండల ఏం పి డి ఓ జహీర్ ఖాన్ అధ్యక్షతన సమవేషం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి నాయకుల యొక్క అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. మండలంలో ఒక్క జెడ్పిటిసి తొమ్మిది ఎంపిటిసి స్థానాలు ఉన్నాయని తెలిపారు.మండలంలో మొత్తం 44 బూతులు ఉన్నాయన్నారు. బూత్ వారిగా ఓటర్ల యొక్క వివరాలు నమోదు చేయబడిందని తెలిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 24 వేల 39 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతురి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్ ఎంపీఓ బాలాజీ జూనియర్

# మాల మహానాడు నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

మాల మహానాడు తెలంగాణా రాష్ట్ర పిలుపు మేరకు నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలల క్యాంపు కార్యాలయలను ముట్టడి కార్యక్రమములో బాగంగా సోమవారం రోజున అక్బర్ పేట భూ%శీ%పల్లి మండలములోని మాల మహానాడు నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని రద్దు చెయ్యాలని ఎస్సీ మాల ఉద్యోగస్తులకు విద్యార్థులకు ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ రంగంలో 16 వ సంఖ్యను 22 కు పెంచడం వలన మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం రోజున ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి ఉన్నందున అక్బర్ పేట భూంపల్లి మండల పోలీసులు తెల్లవారుజామున నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చెయ్యడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు ర్యాకం దాసు పర్స స్వామి మండల నర్సింలు పర్స జయంత్ పర్స ప్రవీణ్ కుమార్ ఏర్మని స్వామి పర్స సురేష్ బక్కి నవీన్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

మాల మహానాడు తెలంగాణా రాష్ట్ర పిలుపు మేరకు దుబ్బాక నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముట్టడించడం జరిగిందని మాల మహానాడు నియోజక ఇంచార్జి కాల్వ నరేష్ దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 99 రద్దు చేయాలని రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఏబిసిడి వర్గీకరణ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ మాల మహానాడు నియోజక ఇంచార్జి కాల్వ నరేష్ దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం తెలిపారు. అసెంబ్లీలో మాట్లాడాలని జీవో నెంబర్ 99 రద్దు గురించి ప్రభుత్వానికి తెలియజేయాలని సోమవారం రోజున దుబ్బాక నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక అంబేద్కర్ సంఘం సెక్రెటరీ ఆస శేఖర్ బావాజీ శ్రీనివాస్ ఆశ రాజేష్ ఆస ప్రభాకర్ శేఖర్ రావు బాబాజీ రాజేష్ బైండ్ల నారాయణ మాల సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటర్ జాబితా పై రాజకీయ నాయకులు సమావేశం

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికల ఓటర్ జాబితాపై రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించారు, ఎంపీడీవో సతీష్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీలు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు, మండలంలోని ఐదు ఎంపిటిసి స్థానాలకు 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు, ముసాయిదా జాబితాపై మంగళవారం సాయంత్రం వరకు లికితపరంగా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

# యూరియా కోసం భారీ ఎత్తున రైతులు




**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని సోమవారం ఉదయం యూరియా బస్తాల కోసం రైతు ఆగ్రోస్ నట్రాజ్ ట్రేడర్స్ దగ్గర రైతులు అధిక సంఖ్యలో బారులు తీరారు తూప్రాన్ పట్టణంలోని పోలీసులు ఉంటేనే వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నారు, 300 బస్తాల యూరియా ఎరువు విచ్చేసింది యూరియా వచ్చినట్లు తెలియగానే రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని రైతులు పెద్ద ఎత్తున గుమ్మిగుడి క్యూ లైన్ లో టోకెన్ల కోసం బార్లు తీరిన రైతులు ఒక్కొక్కరికి ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు, ఒక పాసుబుక్కుపై రైతుకు ఒక బస్తా ఇస్తే రైతులకు సరిపోవడం లేదు రైతులకు సరిపడే యూరియా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు,

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**కొల్చారం మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన స ఉదయం మృతి ఎస్సై అహ్మద్ మొహియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం చిలప్ చెడు మండలం బద్రియా తండా కు చెందిన మెగావత్ టోక్య (57) ఆదివారం రంగంపేట శివారులో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అతని 108 వాహనంలో హుటాహుటిన జోగిపేట ప్రభుత్వాసుపత్రికి ,అక్కడ నుండి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల సలహా మేరకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం టోక్య మృతి చెందాడు. మృతుని కుమారుడు మెగావత్ సుభాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రైతులకు సరిపడా యురియా అందించేందుకు చర్యలు



**చేగుంట:: మేజర్ న్యూస్::**

చేగుంట మండలంలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్ర రెడ్డి అన్నారు. చేగుంట మండలంలో రైతులు యూరియా కోసం ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తో కలిసి చేగుంట తహసిల్దార్ కార్యాలయంలో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో యూరియా చాలా వరకు రైతులకు అందించడం జరిగింది. అయినా రైతులు తమ గుణింతా యూరియా కావాలని ఆందోళనలను చేస్తున్నారన్నారు. మరింత యూరియాను తెప్పించి సక్రమంగా సరఫరా చేస్తామని అన్నారు. అన్ని శాఖల అధికారులు కూడా సమన్వయంతో రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రయత్నించాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇప్పటివరకు 400 మెట్రిక్ రంగుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా,యూరియా సక్రమంగా అందరికీ సరిపోను అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ జయ భరత్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వి వో ఏ లకు ఉల్లాస్ ట్రైనింగ్

**కొల్చారం మేజర్ న్యూస్......**

కొల్చారం మండల కేంద్రం లో సోమవారం రోజున కొల్చారం హైస్కూల్లో మండలం నుండి అన్ని గ్రామ పంచాయతీల నుండి ఒక గవర్నమెంట్ టీచర్ మరియు వి ఓ ఏ లకు ఉల్లాస్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోల్చారం మండలం ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ 15 సంవత్సరాలు నిండిన ఆపైన వయసు ఉన్న వారు తప్పకుండా వయోజన విద్యను పొంది తెలంగాణ మరియు భారతదేశం 100% అక్షరాస్యతను సాధించాలని చెప్పారు. ఉల్లాస్ ట్రైనింగ్ ఆర్పీలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ మరియు షాకీర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం హై స్కూల్ హెచ్ఎం రేవతి దేవి, ఎం ఆర్ సి సిబ్బంది ఎం ఐ ఎస్ సంపత్ కుమార్, సి ఆర్ పి సాయి,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామయంపేట మండలంలో మండల కేంద్రంలోని సోమవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని మండల విద్యాధికారి అయితే శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశిష్ట అతిథి రజిని కుమార్ మరియు గౌరవ అతిథి మండల అభివృద్ధి అధికారిసాలోజుద్దీన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం నుండి 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఉపాధ్యాయురాలు ఎంపిక చేసి వారిని సన్మానించడం జరిగిందని ఉపాధ్యాయుల దేశ నిర్మాతలే కనుక వారిని ప్రోత్సహించినట్లయితే విద్యార్థులకు మంచి విద్యనందిస్తారని మంచి భవిష్యత్ తరాలకు ఉపాధ్యాయులు ఎంతో అవసరమని ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానించుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు మమత గీత మంజుల చందన ఉపాధ్యాయులు కె రామా జైపాల్ రెడ్డి వెంకట్ స్వామి గణేష్ నవీన్ దేవేందర్ ఈ ఈ కార్యక్రమంలో మండల యూనియన్ బాధ్యులైనటువంటి సంతోష్ రమేష్ వారితోపాటు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జాల భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతిని కుటుంబానికి 5,వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,చల్మేటి నాగరాజు,తాడెం మల్లేశం,రాములు గౌడ్,పంపరి నగేష్,గొల్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## నగరం లో ప్రమాద భీమా క్యాంప్

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలో నగరం గ్రామంలో సోమవారం ఎస్బిఐ విడ్స్ సిఎఫ్ఎల్ హవేలీఘనపూర్ శాఖ ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీ - పాయ్ 10 లక్షల ప్రమాద భీమా పీఎంజెజెవై ద్వారా 2 లక్షల ప్రమాద భీమా చేయించారు.అలాగే గ్రామస్థులు స్వంతంగా ప్రధాన మంత్రి జన సురక్ష భీమా యోజన సంవత్సరానికి రూ.20 తో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన సంవత్సరానికి రూ.436 తో 2 లక్షల ప్రమాద భీమాను చేయించుకోవడంజరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ నరేష్ కుమార్,వంశీ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నస్కల్ గ్రామానికి తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మల్కా చెరువు మత్తడి వద్ద రోడ్డు కొట్టుకుపోవడంతో గత 15 రోజుల నుండి నస్కల్ నిజాంపేట గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి,మండల అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకపోవడంతో ట్రాక్టర్ ల తో మట్టిని పోయిస్తున్నామని ఇరు గ్రామాల ప్రజలకు రోడ్డున అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,జిట్టి మారుతి,దేశెట్టి లింగం,లింగం గౌడ్,మెట్టు వెంకట్,తదితరులు ఉన్నారు.



## ఎంపీటీసీ ఓటర్ జాబితా అవగాహన:

**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం సోమవారం ఎంపీడీ వో కార్యాలయంలో కొల్చారం ఎంపీటీసీ ఎలక్షన్ ఓటర్ జాబితా గురించి సమావేశం మండలంలోని అన్ని గ్రామాల ఓటర్ జాబితా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీటీసీ ఎన్నికల డ్రాప్ ఫోటో జాబితా మరియు డ్రాప్ పోలింగ్ స్టేషన్ గురించి కొల్చారం మండల గ్రామాల్లోని అన్ని రాజకీయ నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ నాయకులు సమావేశమై వివరాలు సేకరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ ఇతర పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

కొల్చారం మేజర్ న్యూస్



మెదక్ జిల్లా కొల్చారం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొల్చారం ఎస్సైని శాలువా తో సత్కరించిన కొల్చారం మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అనంతరం శ్రీదేవి డిజిటల్ ఫోటో స్టూడియో ముందు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ కొల్చారం మండల అధ్యక్షులు వెంకటేష్ కిషోర్ వనమాల అనిల్ తో కలిసి కొల్చారం మండలం ఫోటోగ్రాఫర్స్ ఫోటో ఎక్స్పో పోస్టర్ని ఆవిష్కరించారు హైదరాబాద్ లో జరగబోయే 19. తేదీ నుండి 21 తేదీ వరకు మూడు రోజుల ఫోటో ఎక్స్పో నూతన టెక్నాలజీ ఏ విధంగా వాడుకోవాలి అనే కార్యక్రమంలో వివిధ కంపెనీల నూతన టెక్నాలజీ ని ఫోటోగ్రాఫర్లకు మరియు వీడియో గ్రాఫర్లకు తెలియజేశారు ఈ ఫోటో ఎక్స్ పోలో సిగ్మా సోనీ నికాన్ కెనాన్ ఫూజీఫిలిం పనసోనిక్ లాంటి కంపెనీలు ఈ ఫోటో ఎక్స్పోలో ఫోటోగ్రాఫర్లకు అవగాహన కల్పిస్తారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ కొల్చారం మండలంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వెంకట్ మండల అధ్యక్షులు శ్రవణ్ కోశాధికారి వనమాల అనిల్ మండల నాయకులు ప్రసాద్ శేఖర్ కిషోర్ చందు వనమాల శ్రీధర్ శంకర్ మారుతి తదితర ఫోటో వీడియో గ్రాఫర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...

రామాయంపేట మేజర్ న్యూస్






నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమ వారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరిగిందని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానించామన్నారు. ఉపాధ్యాయుల దేశ నిర్మాతలే కనుక వారిని ప్రోత్సహించినట్లయితే విద్యార్థులకు మంచి విద్యనందిస్తారని భవిష్యత్ తరాలకు ఉపాధ్యాయులు ఎంతో అవసరమని ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానించుకోవడం జరుగు తుందన్నారు. వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ..

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్



లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో పెద్ద శంకరం పెట్టాలని గ్రామపంచాయతీ కార్మికులకు నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు స్వర్గీయ చోల్కర్ వెంకట్రావు గారి స్మారకార్థం వారి మనవడు అరవింద్ చొల్కర్ సోమవారం పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు దుస్తులను అందజేశారు.. దసరా పండుగ పురస్కరించుకొని పంచాయతీ కార్మికులందరికీ దుస్తులను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్. ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్.. ఈవో వెంకట రాములు.. లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజకుమార్.. లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్.. సీనియర్ సభ్యులు వెంకట్రావు స్థానిక సభ్యులు ప్రభాకర్ అరవింద్ పెంటయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు..

# పెద్ద శంకరంపేటలో ఏరియా కోసం రైతుల బారులు...



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్

పెద్ద శంకరంపేటలో సోమవా రం ఉదయం నుండి ఏరియా బస్తాల కోసం డి సి ఎం ఎస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులు అధిక సంఖ్యలో బారులు తీరారు.. విషయం తెలుసుకున్న వెంటనే పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులను క్యూలైన్లు ఉంచి వచ్చిన యూరియా సంచులను రైతులందరికీ సరఫరా చేశారు.. పేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రం వద్దకు చేరుకొని 465 యూరియా బస్తాలు వచ్చాయని వాటిని రైతులందరికీ ఇవ్వడం జరిగిందని రేపు మరికొంత యూరియా పెద్ద శంకరంపేటకు వస్తుందని పేర్కొన్నారు..

## రైతు సమస్యలు పరిష్కారం కావాలి

కొండపాక మేజర్ న్యూస్.....

గ్రామాలలో ఉండే ప్రతి సమస్యపై రైతులకు అవగాహన కల్పించి సమస్యలను పరిష్కరించడమే భారతీయ కిసాన్ సాంగ్ పనిచేస్తుందని కిసాన్ సాంగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని దుద్దెడ రైతు వేదికలో మండల అధ్యక్షులు పరశురాములు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి భారతీయ కిసాన్ సాంగ్ శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు గ్రామ స్థాయిలో ఉన్నటువంటి కార్యకర్తలకు క్రమశిక్షణ దేశభక్తి గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల అవగాహన కల్పించాలని వారు సూచించారు